

సత్యం శంకరమంచి

దొడ్లో పరిసిన వెన్నెల పాయలై ప్రవహించి, మంచంమీద తేలిన తెల్లటి దుప్పటిమీద, నిద్రపోతూ మగతలో ఉన్న రాజా కాళ్లకేసి స్పర్శ తగలటంతో మెళుకువ వచ్చింది. మెల్లిగా కళ్లు విప్పిచూస్తే మల్లెపందిరి సందుల్లోంచి పడే వెన్నెల నీడలమధ్య మాలతి సన్నగా గాజులచప్పుడు చేస్తూ పాదాలుపట్టడం కన్పిస్తోంది.

'ఎందుకు మాలతీ! రోజూ కాళ్లొత్తుతావ్?'

'.........'

'మాటలు రావనుకుంటాను'

'ఊహూ...'

'వచ్చునల్లే ఉంది'

'.........'

'మాలతీ! నిన్ను ఒక్క ప్రశ్న అడుగుతాను. జవాబు చెప్తావా!'

'ఊఁ'

'నువ్వు చదువుకున్న దానివి కదా ఏమిటీ మూఢనమ్మకాలు?'

'ఆ ప్రశ్న ఎన్నిరోజు లడుగుతారు?'

'నువ్వు జవాబు చెప్పే రోజు వచ్చేదాకా.'

'నేను చదువురాని మొద్దుని కనక.'

'లేదు. నువ్వు చదువుకున్న మొద్దువి.'

'పరీక్షలు పాసయినంత మాత్రాన చదువొచ్చినట్టుకాదని మీరే అన్నారుగా!'

'ఈ సేవ అంతా ఏమిటి చెప్పు. నా కక్కర్లేదంటున్నాగా!'

'నా క్కావాలి.'

'ఆ నాడు పెళ్లిపీటలమీద ముఖం భూమిలోకి దించుకుపోయేట్లు కూర్చున్న మనిషేనా మాట్లాడుతోంది?'

మాలతి ముఖం చంద్రుడివైపు తిప్పుకుంది. చంద్రకిరణం ఒకటి సూటిగా నుదిటిమీది తిలకంలో దూకి తళుక్కుమంది. కళ్లలో తారకలు కదిలాయి.

చంద్రుడికి మబ్బుతునక అడ్డమొచ్చింది.

మాలతి ముఖం రాజా గుండెలో దాచుకుంది. మాలతి తల్లో విరిసిన సన్నజాజులు సిగ్గుతో తూలిపోయాయి. చెక్కిళ్ళు ఎర్రబడ్డాయి. ఆ కళ్ళలోని దివ్వెల వెలుగులు తనకోసం ఆ అగాధాలలోతులు తరచి చూస్తాడు తను. ఆ లేచిగుళ్ళవంటి మీగడ మెత్తదనాలు, అందాలహొయలు, గాలికి నుదుటిమీద కదిలి వయ్యారాలుపోయే ముంగురులు, సిగ్గులు పొంగించే బుగ్గలు ఇంద్రధనస్సు వంచినట్లు చేసిన దరహాసపు చిందులు–అన్నీ తనకోసం తన ఆనందానికి సుఖానికి, జీవానికి, ప్రాణానికి తానుతప్ప ఈ అందాల నిధులవైపు ఎవ్వరూ కన్నెత్తయినా చూడలేరు. ఈ సౌందర్య సామ్రాజ్యానికి తను సర్వాధికారి. సర్వం తనకు అర్పణచేసి తనకు తానుగా ఏమీ మిగలక కాలంగడిపే జీవికి ఏమిటి ప్రతిఫలం? తన ప్రాణం బలిపెట్టమనకూడదూ? తనకంఠం ఇలా కోసి తీసుకుపోకూడదు?

'మాలతీ! ఎందుకు కన్నీరు?'

'ఏమో! నాకు తెలియదు' నవ్వుతూ రాజా హృదయానికి హత్తుకొనే సమాధానం చెప్పింది.

అవును. నీకు తెలియదు. నువ్వు ఏ పని చేసినా నీకు తెలియదు. కారణం ఆ పని నీ కోసం కాకపోవటమే! నువ్వు ఏ పని ఎందుకు చేస్తున్నావో నాకు తెలియాలి. నీ ఋణం ఎలా తీర్చుకుంటాను మాలతీ! నేను నీ...మృదువైన మాలతి చేతివేళ్ళు నోటికి సంకెళ్ళు వేశాయి.

'ఇంక మాట్లాడకండి'

'నేను నీవాణ్ని నా హృదయంలో మరొకరికి స్థానంలేదు. ఈ మాటలు చెప్పలేకపోయాడు. అతని గుండె కలుక్కుమంది. తను నిష్కల్మషంగా ఆ మాట అనలేకపోయాడు. తన మనసులో మాలతితోపాటు మరొకరికి స్థానమున్నా మాలతి అభ్యంతర పెట్టదు. సహిస్తుంది. తను మాలతికి అన్యాయం చేశాడు. స్త్రీగా మాలతిచేసిన పని చెయ్యలేకపోయాడు. ఆమెనుంచి దాచిన ఒకే ఒక రహస్యం, చేసిన పొరపాటు ఆమెకు విప్పిచెప్పాలి. నోరు విడిచి చెప్పటానికి అభిమానం అడ్డువస్తోంది. తనుచేసిన అన్యాయం మాలతికి తెలియకపోలేదు. అది ఆమె గుండెకు కోతపెట్టి ఉంటుంది. ఆ వ్యధకు మూలం తను. ఆమెకు తెలుసునన్న విషయం తనకు తెలిసినా ముఖతః ఒప్పుకోవటానికి తాను పురుషుడు, అభిమాని, దొంగ, జారుడు, ప్రేమకు అనర్హుడు.

ఈ దురుగాలి రివ్వుమని దూసుకుపోయింది.

* * *

శాంత మాలతికి బాబాయి కూతురు.


అనేక సంవత్సరముల అనుభవముతో నవీన పద్ధతులలో మాచే తయారుచేయబడిన యినుపపెట్టెలు, ఉక్కు బీరువాలు, క్యాష్ బాక్సులు, మరియు ఆఫీసు రాకులు సరసమైన ధరలకు సకాలములో తయారుచేసి యివ్వగలము.

ఆంధ్రదేశపు ఈ పరిశ్రమను ప్రోత్సహించండి.

ఆంధ్రసేఫ్ కంపెని,

షోరూము:	వర్క్ షాపు:
సరస్వతీటాకీస్ రోడ్,	మునిసిపల్ ఆఫీసురోడ్,
విజయవాడ-1.	విజయవాడ-1.

బ్రాంచి: ప్రకాశంరోడ్ - విజయవాడ-2.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యపట్టణములలో సేల్సుఏజంట్లు కావలెను. వివరములకు వ్రాయండి.

★ తె ర సె ల్లా ★

శాంతతో మొట్టమొదటి పరిచయం పెళ్ళిలోనే. మరదలు హోదాలో తన్ను ఉడికిస్తుండేది. శాంతలోని చలాకీతనం, వికసిస్తున్న యౌవనం హృదయాన్ని సమగ్రంగా ఆకర్షిస్తాయి. తనకేం కావలసివచ్చినా శాంతే సమకూర్చేది. ఒకరోజున టిఫిన్ తీసుకొచ్చింది.

"నువ్వు టిఫిన్ తీసుకున్నావా?"

'నువ్వయింతర్వాత.'

'నేను ఇన్ని తినలేను. సగం నువ్వు—

'అమ్మ!—ఆసగంలో అక్క నేనూ.'

'ఆసగం మీఅక్క కాజేస్తే!'

'నువ్వుంచుతావుగా.'

'మరి ఎంగిలి అవుతుందిగా.'

'మాఅక్క ఎంగిలి ఫరవాలా.'

'మరి. నా...'

'ఛీ—'

'అయితే ఉండు' కొరికిన లడ్డూ నోట్లో కుక్కాడు.

"పో బావా" అంటూ లడ్డు నముల్తూ శాంత వెళ్ళిపోయింది.

ఆతర్వాత అత్తవారింటికెళ్ళినప్పుడల్లా ఏంతోచేదికాదు. మాలతిని దగ్గర కూర్చోబెట్టి కబుర్లుచెప్పే రోజింకా రాలేదు. దూరంగా, అన్యాపదేశంగా, తలుపుసందుల్లోంచి తియ్యగా బాధగా చూసుకోవటం తప్ప. కాలం గడుస్తోందంటే శాంతతో కబుర్లు చెప్పుకోవటమే. అది వసపిట్ట.

'శాంతా మీనాన్న నేతి మిఠాయి వ్యాపారం ఏమైనా పెట్టాడా?'

'ఏం?'

'ఆ ఏంలేదు. నువ్వు కొంచెం ఒళ్లు చేసేనూ—,

"మీనాన్న కిరాణాకొట్టు వ్యాపారంలో దివాళా తీశాడా?

'అదేం?'

'మరేంలేదు. నువ్వు పుల్లలాతీసిపోతేనూ'

'మరీ చురక అంటించినట్లు మాట్లాట్టం ఎవరిదగ్గర నేర్చుకున్నావ్?'

'నీదగ్గిరే. సరేకాని బావా! నువ్వు నిజంగా చిక్కిపోయావు.'

'నేను చిక్కిపోయానని ఇంతవరకు ఇద్దరే అన్నారు.'

'ఎవరెవరు?'

'ఒకళ్ళు మా అమ్మ...'

'నాకంత భాగ్యం పట్టద్దులే బావా! జ్ఞాపకం పెట్టుకుంటేచాలు,' తల దించేసుకుంది.

'సరేగాని శాంతా! పెళ్ళెప్పుడు చేసుకొంటావ్?'

'ఏమో! చేసుకోవాలని లేదు బావా! దించినతల ఎత్తేపని లేకపోయింది.

'చెప్పటానికి సిగ్గుపడుతున్నావ్.'

'నీకు చెప్పటానికి సిగ్గెందుకు! నిజంగా చేసుకోవాలని లేదు.'

'అదేమిటి శాంతా! మంచివాణ్ని చూసి చేసుకోక...'

'ఆ మంచివాళ్ళెవరూ పెళ్ళి కాకుండా లేరు. సరేగాని ఒకరు రెండుపెళ్లిళ్ళు చేసుకుంటే ఏమౌతుంది?'

ఆ ప్రశ్నకు సమాధానం చెప్పటానికి తన గొంతుక పెగలలేదు. శాంత మనసులోని భావం తెలుస్తూనేఉంది. తన ముఖంలో రంగులు మారటం శాంత గమనించకపోలేదు.

'అదుగో పిన్ని పిలుస్తోంది. అయ్యో! నా మతి మరుపూ—నీకింతవరకు ఆకులే ఇవ్వలేదు.' లోపలికి వెళ్లింది శాంత.

తను అందరాని పండు. తెలిసికూడా తన్నే లక్షించటం చిత్రం. 'తను మాలతికి బదులు శాంతని చేసుకొనిఉంటే' గుండెలో ములుగా దురాశ మూల్గినట్లు ఊహ కదిలింది. మాలతికి అన్యాయం చెయ్యటం. అగ్నిహోత్రం ముందు పురోహితుడు చేయించిన ప్రమాణాలసారం తన్ను కట్టివేస్తుంది. ఆ ఊహ రావటమే అధర్మం. కాని ఎలా కాదనటం—ఆ లేత హృదయానికి ఆశాభంగం కలిగించటం. ఇంతటి తియ్యదనాన్ని, హాయిని సుఖాన్ని నిర్దాక్షిణ్యంగా ఒద్దని కాలితో తోసెయ్యటం ?

ఆకుమడుపులతో శాంత తిరిగి వచ్చినా ఆలోచనల్లో మునిగివున్నాడు తను. మౌనంగా ఆకులు వేసుకున్నాడు.

"సున్న ఎక్కువయిందా?"

"ఊహు"

"మరి మాట్లాడవేం?"

"ఆకు లెక్కువయాయి"

"తమ్మ పెడితే సరిపోలా!"

"నీకా"

"ఏం పెట్టకూడదా?"

"కలిసి రావద్దూ!"

చిన్న బుచ్చుకున్న శాంత ముఖం క్షణంలో మార్చేసుకుని మాట మార్చింది.

"నీ పెదిమలు ఎర్రగా పండాయి."

"నీ పెదిమలు పండకుండానే ఎర్రగా ఉన్నాయి!"

"ఊహూ! కళ్లుతిప్పుతూ నొసలు ఇంద్రధనుస్సులా వంచింది.

"పండిన పెదిమలు పండకుండానే ఎర్రగా ఉన్న పెదిమలను తాకితే!"

"తే......"

తనలోని ఉద్రేకం కట్టలు తెంచుకుంది. తన కబంధ హస్తాలలో శాంత తీగలా విలవిలలాడింది. తనలోని పశుత్వం ప్రకోపించింది. అనుకొని, వీలులేని తప్పించుకుంటున్న శాంత దేహాన్ని క్రూరంగా అదిమిపట్టి ముద్దు పెట్టుకున్నాడు.

పట్లు విడిపించుకున్న శాంత "తప్పు బావా..." అంటు తిరిగి చూడకుండా వెళ్ళిపోయింది. ఆమాట కొరడాతో కొట్టినట్లయింది. కిటికీ లోంచి మాలతి ఈ దృశ్యాన్ని చూసి తప్పుకోవటం లీలగా కన్పించింది. తనకి ముచ్చెమటలు పోశాయి. ఏమిటి తనిప్పుడు చేసింది? తనమీద తనకే అసహ్యం వేసింది. మాలతిని ఏ మొహం పెట్టుకు

(63-వ పేజీ చూడండి)

అన్ని కాలములలోను

ప్రతి దినము



సేవించండి.

దీనిని సోడా, చల్లని పాలుతో కలిపి తీసుకొనవచ్చును.

మీ ఆరోగ్యమును, జీర్ణశక్తిని, బలమును పెంచు రుచికరమైన పానీయము,

ఇండియా క్యానింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, విజయవాడ.

NVKR

అర్ధణాకోసం

ఆ మనిషి, రోడ్డుమీద బోర్లా పడుకొని మెలికలు తిరిగి పోతూఉన్నాడు. చుట్టూ చాలా మంది చేరి చూస్తున్నారు. ఒకామె అందర్నీ తోసుకొని ముందుకు వెళ్ళింది. చూచి కోపం పట్టలేకపోయింది.

"పాపం ఆ మనిషి ఎవరో అలా బాధపడిపోతూ ఉంటే సహాయంచేయడానికి మీలో ఎవరికీ చేతులురాలేదా" అని బిగ్గరగా గర్జించింది.

ప్రేక్షకులలో ఒక్కరుకూడా నోరుమెదిపి సమాధానం చెప్పిన పాపాన పోలేదు.

ఆమె సహించలేకపోయింది. ఒక్క అంగలో మెలికలు తిరుగుతున్న మనిషిని సమీపించింది. అప్పుడప్పుడే ప్రథమ చికిత్సలో తరిఫీదుపొందిన సంగతి అందరికీ తెలిసేలా చెప్పుకొంది. ఒక్క ఎగురు ఎగిరి ఆ మనిషి వీపు మీద కూర్చుంది. ఆ నిర్భాగ్యుడికి శ్వాసవచ్చేటట్లు చేయడానికి పూనుకొంది.

దానితో ఆతడు మెలికలు తిరగడం మానివేశాడు. తలపైకి ఎత్తి వీపుమీద తిష్ఠవేసుకొన్న ఆమెతో ఇలా అన్నాడు: "ఏమమ్మాయ్, ఏమిటీకథ ? ఈ గోయిలో పడిపోయిన అర్థణా కోసం నేను వెతుకుతూ ఉంటే-నా మీద స్వారీ మొదలు పెట్టావా?"

★ తెరసెల్లా ★

(16-వ పేజీ తరువాయి)

చూస్తాడు? వెంటనే పదిగంటలబండికి బయలుదేరి వచ్చేశాడు. ఆ వెళ్ళిపోవటం అందరికీ ఆశ్చర్యాన్నీ, ఇద్దరికి బాధనీ కల్గించింది.

* * *

"ప్రాయశ్చిత్తం" కథ అచ్చుపడింది. మాలతి ఆకథ చదవాలి. ప్రతికథలోని పాత్రల గురించి చర్చించినట్లు ఈ కథకూడా చర్చనీయాంశం కావాలి. మాటల్లో తను నిజం ఒప్పుకోవాలి. అందులో తనుచేసిన అన్యాయాన్ని కడిగేసుకోవాలి.

రెండురోజులైంది. మూడురోజులైంది. మాలతి దాన్ని గురించే ప్రస్తావించదు. అచ్చయిన ప్రతికథని తూర్పారబట్టే మాలతి ఈకథ చూడనట్లే తిరుగుతోంది. మధ్యాహ్నం టీ తాగేప్పుడు కన్పించేటట్లుగా బల్లమీద పెట్టాడు. మాటలు మారుస్తూ పత్రిక పక్కకి తోసేసి వేరే కబుర్లలోకి దింపింది. ఎంత ప్రయత్నించినా రచనల్ని గురించి ప్రసక్తి రానివ్వటంలేదు. మధ్యలో తుంపి దేనికో అతుకు పెడ్తుంది.

రాత్రి వేపచెట్టుగాలి చల్లగా వీస్తుంటే పాలు తీసుకొచ్చింది మాలతి.

"పాలు తాగండి

"పాలు తాగటానికి పరుగెత్తక్కర్లేదు గాని అట్లా కూర్చో"

"తలుపులు వేసివస్తా తప్పించుకో బోయింది.

"దాచుకునేందు కేమీ లేవులే చెయ్యిపట్టి కూర్చో బెట్టాడు.

'మొన్న పడ్డ కథ చదివారా?'

'ప్రాయశ్చిత్తం కదూ. చదివాను'

'ఎట్లావుంది?'

'బావుంది'

'ఇంతేనా?'

'అంతకంటె చెప్పటానికి నాకు కవిత్వం రాదు.'

'అందులోని నాయకుడు పిరికివాడు, తుమ్మెద, కాముకుడు.

'కాదు. సుఖదుఃఖాల్ని, ధర్మాధర్మాలని సమన్వయించి, ఉద్రేకాల పరిధిలో, మానవత హద్దులు దాటకుండా బ్రతుకుతున్న మనిషి. మనీషి.

'మరి నాయిక?'

'ఈర్ష్యా స్వభావురాలు.'

'కాదు.. నాకు మాటలేవు... దేవత.'

రాజు దేహాన్ని మాలతి తీవలా గాఢంగా పెనవైచింది. ★

Alembic

గ్లైకోడిన్ టెర్ప్-వసాకా

దగ్గులను, జలుబులను మరియు గొంతు నొప్పులను నయముచేయును.
పిల్లలుకూడ దానిని త్రాగుటకు యిష్టపడతారు.

అలెంబిక్ కెమికల్ వర్క్సు కంపెనీ లిమిటెడ్, బరోడా-3

GTV.59 2 TL. EVEREST